నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
మంగళవారం
29 । జులై,2025

# అంగన్వాడిలకు పిల్లలు సక్రమంగా వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం

**మిర్యాలగూడ నవభూమి :**మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రాలకు పిల్లలు సక్రమంగా వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్టు మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించడం వల్ల 211 అంగన్వాడిల్లో సుమారు 2,862 పిల్లలు నమోదు చేసినట్టు ఆమె తెలిపారు. అయితే కొంత మంది పిల్లలు హాజరు కావడం లేదని, కొంత మంది పిల్లలు హాజరైన పిల్లలు కొంత సమయం ఉండి వెళ్లి పోతున్నారని ఆమె తెలిపారు. వారిని చైతన్య పరచేందుకు తను సూపర్ వైజర్లు ఇంటింటికీ తిరిగి అంగన్వాడీకి నిరంతరాయం వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడిల్లో ప్రభుత్వ పరంగా లబించే లబ్ది గురించి తెలియజేస్తామని ఆమె తెలిపారు. మహిళల సహాయం, రక్షణ కోసం నిర్దేశించిన టోల్ ఫ్రీ నంబర్ 181ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మహిళలపై గృహింస, పని చేసే కోట వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులకు పాల్పడితే వెంటనే 181కు ఫోన్ చేయాలని కోరారు. అదేవిధంగా ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా నివారణ కోసం సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 181కు చేయాలని ఆమె కోరారు. మహిళా సమస్యలపై సలహాలు, కౌన్సెలింగ్, రక్షణకైహెల్ప్ లైన్ నంబర్ 181కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా చైల్డ్ లైన్ హెల్ప్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు.అదేవిధంగా బాల్యవివాహాలు నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ శాఖ ప్రయత్నిస్తున్నదని ఆమె తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత ఉన్నారు.



# బేటీ బచావో బేటీ పడావో అవగాహనా కార్యక్రమం




**గరిడేపల్లి-నవభూమి:** స్థానిక గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల నందు ఎస్ఓ శైలజ అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం పై అవగాహనా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో పథకం ఇది బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015 లో ఏర్పాటు చేసిన పథకం అని అన్నారు అదేవిదంగా సోషల్ మీడియా పట్ల అవగాహన కల్పించడం జరిగింది. బాలికల కు చదువు యొక్క విశిష్టత, జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలని అన్నారు, గురువులను తల్లితండ్రులను గౌరవించాలని, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ గురించి వివరంగా తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్ ఏంటిఎస్ భవ్యశ్రీ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య రణభేరి సభను విజయవంతం చేయాలి

### ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు





**గరిడేపల్లి-నవభూమి:**ఆగస్టు 3న హైదరాబాదులో జరగనున్న వైశ్య రణభేరి సభకు ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ సోమవారం కోరారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం జరిగిన మండల ఆర్య వైశ్య సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధన కోసం ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభకు ప్రతి గ్రామం నుండి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆర్యవైశ్యుల సత్తా చాటి చెప్పాలన్నారు. అనంతరం వారు రణభేరి బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు సీట్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరినే శ్రీధర్, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పురుషోత్తం, తాటికొండ లక్ష్మణ్, పైడిమర్రి నరసింహారావు, గెల్లి సతీష్ వీరమల్ల రమేష్ శ్రీరంగం ప్రసాద్ రత్నాకర్ బూరుగు శంకర్ పబ్బతి సురేష్ ఓరుగంటి వీరస్వామి ఈగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కాశీ కేదారేశ్వర స్వామి వారికి మహా అన్నపూజ

**కాటారం,జూలై 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం లోని శ్రీ కాశీ కేదారేశ్వర స్వామి వారికి శ్రావణ సోమవారం సందర్భంగా మహా అన్నపూజా కార్యక్రమాన్ని వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు,భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.





# గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన

- బొప్పారం,గూడూరు గ్రామాలలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు
- పాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక

**కాటారం,జూలై 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బొప్పారం,గూడూరు గ్రామాలలో సోమవారం రోజున భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జి అధికారిని డాక్టర్.శ్రీదేవి,జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్.ఉమాదేవి ల ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక ఆద్వర్యంలో జిల్లా ఎపిడమిక్ టీమ్ సభ్యులు రెండు గ్రామాలను సందర్శించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేసారు.బొప్పారం, గూడూరు గ్రామాల లోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.దోమల నివారణ కోసం పైరోత్రిం మందును పిచికారి చేయించారు.రెండు గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు.ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సీజనల్ వ్యాధులు జ్వరం, మలేరియా, టైపాయిడ్,చికెన్ గున్యా,డెంగ్యూ, మెదడు వాపు లాంటి వ్యాధులు రావని,కాబట్టి ఎప్పటికీ ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలియజేసారు.పరిసరాలలో మురికి గుంటలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఒకవేళ గుంతల్లో నీరు నిల్వ ఉంటే దోమలు పుట్టి పెరుగుతాయని,కాబట్టి దోమలు పుట్టకుండా,కుట్టకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడెమిక్ టీం సభ్యులు టి.రమేష్ కుమార్,సబ్ యూనిట్ ఆఫీసర్ తలకోటి పరమేశ్వర్,ఊరుగొండ గోపి,కాపర్తి రాజు,మహిళా హెల్త్ అసిస్టెంట్ లు సుజాత,






కె.శ్యామల,గ్రామ పంచాయతీ కార్యదర్శులు దేవేందర్,బి.శివ,సమ్మయ్య ,ఆశా కార్యకర్తలు రాజేశ్వరి,స్వరూప,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌కు చిరుసత్కారం

- శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసిన కిరాణా వర్తక సంఘం సభ్యులు

**కాటారం,జూలై 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా నియమితులైన కాటారం మాజీ ఎంపీపీ పంతకాని తిరుమల-సమ్మయ్య లను సోమవారం రోజున ఉదయం ఆదర్శ నగర్ లోని వారి స్వగృహంలో కాటారం మండల కేంద్రంలోని కిరాణా వర్తక సంఘం సభ్యులు పూల బొకే అంద జేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముందుగా మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య లకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.కాటారం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని, గోదాం లను,ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ కు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా చూడాలని,వ్యవసాయ మార్కెట్ ఇంకా అభివృద్ధి పథంలో నడవడానికి కృషి చేయాలని కోరాడు. కాటారం డివిజన్ లోని ఐదు మండలాల రైతులకు ఉపయోగపడే విధంగా కాటారంలో కోల్డ్ స్టోరేజ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని చైర్మన్ కు విన్నవించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం



అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్ తో పాటు ప్రధాన కార్యదర్శి రత్న రవి,వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి,ఉపాధ్యక్షుడు కట్ల రాజయ్య,వర్తక సంఘం సభ్యులు బీరెల్లి రమేష్,శాన్వి సూపర్ మార్కెట్ రాజు,వంశీ,అల్లాడి ఓం ప్రకాష్,అల్లాడి కిరణ్ కుమార్,రమేష్,దారం నంద కిషోర్,బాసాని రవి,ఎస్ మార్ట్ రవి,చిట్టూరి శ్రీనివాస్,ముక్క శ్రీనివాస్,ఉప్పల గోవర్ధన్,దారం నగేష్ కుమార్,సంతోషం ప్రవీణ్ రెడ్డి,శెనిగరం మల్లారెడ్డి,చీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక పథకాల అమలు పక్కగా జరగాలి

- క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు బాగుంది
- ప్రభుత్వ ఆదేశాలను తూ చా తప్పకుండా పాటించాలి
- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- వంట వాడే ప్రతీ వస్తువును పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధిజులై(28)** ప్రతిష్టాత్మక పథకాల అమలులోఅన్నిశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పని చేస్తున్నారని.ఇదే స్పూర్తి తో ప్రభుత్వ ఆదేశాలను తూ.చ తప్పకుండ పాటిస్తూ వివిధ అంశాలలో జిల్లాప్రగతిబాగుండేలా కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా, జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్,అదనపుకలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్లతో కలిసి వినతులను స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం ప్రజావాణి అలాగే జిల్లాకు సంబంధించిన గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారంలో పెండింగ్ ఉండదన్నారు.ఎప్పటకప్పుడు దరఖాస్తులను విచారించి. ఇందుకు సంబందించిన సమాచారాన్ని దరఖాస్తు దారునికి తెలిపిత్వరగాపరిష్కారమయ్యేలా చూడాలన్నారు. గ్రీవెన్స్కు 99 దరఖాస్తులు రాగా.అందులో కొన్నింటి వివరాలుఇలాఉన్నాయి పగిడిపాటి ఏలిజబేత్ అనే వృద్ధురాలు బ్రతికి ఉండగానే చనిపోయినట్లు సృష్టించి తన ఇంటిని రిజిస్ట్రేషన్చేయించుకున్న కుమారుల మీద చర్య తీసుకోవాలని కోరారు.పాలకుర్తి మండలం మంచుప్పల గ్రామానికి చెందిన ముదిరాజ్సంఘంసొసైటీ గ్రామంలో సొసైటీ చెరువు కబ్జాకి గురైందని సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవాలన్నారు.నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామానికి బోడబండ తండకి చెందిన మూడావత్ శ్రీకాంత్ అనే వ్యక్తి తనకి ఇందిరమ్మ ఇల్లు ఇప్పపించగలరని కోరారు.జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన బండ సత్తయ్యఅనేవ్యక్తి. తనకు చెందిన ఎకరం తొమ్మిది గుంటల భూమిని బండనరసయ్య అనే మరో వ్యక్తి దొంగ కాగితాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించు కున్నాడని విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రీవెన్స్అనంతరం పలుప్రాధాన్యత అంశాల పైన కలెక్టర్ అన్ని శాఖల అధికారులతోరివ్యూ తీసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వర్షాకాల నేపథ్యంలో మండల స్పెషల్ అధికారులు అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చూడాలన్నారు.మండల తహసిల్దార్, పోలీస్,ఎంపీడీవో తదితర శాఖల అధికారులు సమావేశాలు పెట్టుకుని గత వర్షాల వల్ల ప్రభావితమైనప్రాంతాలనుగుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్య, పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులుసమన్వయంగా పనిచేయలని శానిటేషన్ నిర్వహణ పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు.మున్సిపల్,గ్రామాల పరిధిలో ఎక్కడైనా



మలేరియా, డెంగ్యూ బాధితులు ఉన్నారని తెలిస్తే అక్కడికి డిఎంహెచ్వో, డిపిఓ మున్సిపల్ కమిషనర్ వెంటనే వెళ్లి వారికి మెరుగైన వైద్యం అందేలాచూడాలన్నారు.మరొకరు జ్వరాల బారిన పడకుండావెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఓపి పేషంట్కి టెస్టులు జరగాలని, వారు జ్వరాల బారిన పడకుండాముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలన్నారు.ఎక్కడైనా ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేరనే విషయం తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.పాఠశాలల తనిఖీలకు సంబంధించి మాట్లాడుతూ,ప్రతి శుక్రవారం స్కూల్ డేగా పెట్టామని స్పెషల్ అధికారులు వాళ్ళ మండలాల పరిధిలో గల పాఠశాలలను, రెసిడెన్షియల్ హాస్టల్ని పరిశీలి%శీ%చి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా? లేదా? వంటకు ఎలాంటి కూరగాయలు వాడుతున్నారు?, వంట సరుకుల నాణ్యతను పరిశీలించాలన్నారు.తాజా కూరగాయలను మాత్రమే వంటకు ఉపయోగించేలా అలాగే ఇతరత్రా వంట సరుకులు అన్ని ఫ్రెష్ గా ఉన్నవి మాత్రమే వాడుతున్నారా? లేదా? అని పర్యవేక్షించాలన్నారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతోందని నిర్మాణాలన్ని అయిపోయే వరకు ఇలాగే వేగవంతంగా జరిగే విధంగా నిరంతర మానటరింగ్ ఉండాలన్నారు.అలాగేయూరియా అమ్మకాల మీద రోజూ తనిఖీలు చేస్తూ నిఘాతో ప్రతీరోజూనివేదిక సమర్పించాలన్నారు.ఈకార్య క్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, కలెక్టరెట్ ఏవో శ్రీకాంత్ వివిధశాఖలకుచెందిన అధికారులు పాల్గొన్నారు,

# పేద ప్రజల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పాలకుర్తి నవభూమి జూలై 28:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో కంజర్ల వెంకటమ్మ లక్ష్మీ నర్సు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా,మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో సోమవారం భూమి పూజ చేసి ముగ్గు పోశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఇన్ని రోజులు గూడు లేక నానా ఇబ్బందులు పడినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలకు లబ్ధి దారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి యాకన్న, పసులాది లక్ష్మయ్య, బీరెల్లి నరసయ్య, బొందుగుల కొండన్న, పసులాది యాకన్నా, కంజర్ల మల్లయ్య, పసులాది బక్క మల్లయ్య, కంజర్ల యాకన్న, గొల్లపల్లి సుదర్శనం, బీరెల్లి చిన్న నాగయ్య, మహిళలు తదితరులు, పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కార్యక్రమం. పీఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్లో ఆరవ తరగతి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు,స్పాట్ అడ్మిషన్ కార్యక్రమం కలదు. కావున అర్హులైన విద్యార్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఆరవ తరగతిలో చేరే బాలురకు హాస్టల్ వసతి కలదు. బాలికలకు డే-స్కాలర్ సీట్లు కలవు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు డే- స్కాలర్ సీట్లు కలవు. కావున తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ "డాక్టర్.జంపాల ప్రసన్న కుమారి" ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

### డాక్టర్ మల్లిఖార్జున్






**మహదేవపూర్, జులై 28, నవభూమి** మహాదేవపూర్ పలిమెల మండలాల పరిధిలోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కళ్యాణి ఆదేశాల మేరకు నీలంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో దమ్మూర్ గ్రామంలో ప్రభుత్వ ఉచిత ఆరోగ్య మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో వివిధ రకాల రుగ్మాతలతో బాధ పడుతున్న వారిని పరిశీలించి, పరీక్షించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణి చేసారు. గ్రామంలో ఇళ్ల పరిసరాలను పరిశీలించి ఇళ్లల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి, మీరు నీటి కొరకై వాడుకునే పాత్రలు వారంలో రెండు సార్లు నీటిని పారబోసి శుభ్రంగా కడుక్కొని మళ్లీ నింపుకోవాలి అని సూచించారు. ఇంటి పరిసరాల్లో ఖాళీ డబ్బాలు, సీసాలు, త్రాగి పడేసిన కొబ్బరి బోండాలు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, వివిధ రకాల చెత్తా చెదారంతో నిండిన పెద్ద వస్తువులను ఉంచుకోకూడదు అని తెలిపారు. ఇండ్లలో నిల్వలు లేకుండా చూసుకోవాలి, నీటి నిల్వలు ఉన్నట్లు అయితే 4 లేదా 5 రోజులలో దోమలు గ్రుడ్లు పెడుతుంది, అదే తోక పురుగులు (లార్వా) గా మారుతుంది, ఆ తోక పురుగులు పక్వానికి వచ్చి ప్యూపా దశకు వచ్చి చివరగా దోమలుగా మారి అవే మన ఇంట్లో సంచారిస్తూ మనుషులను కుట్టి రక్తం త్రాగుతూ జీవిస్తాయి. దోమలు నానా రకాలుగా ఉంటాయి, అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా లాంటి రోగాలు వ్యాపిస్తాయి అని వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సోనాజీ, లక్ష్మి, సత్యనారాయణ, ఏఎన్ఎంలు పుష్ప, లావణ్య, ఆశా శ్రీలత పాల్గొన్నారు.

# కాటారం ఊర చెరువులో గల ఖాళీ స్థలాన్ని కాపాడండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

**కాటారం,జూలై 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఊర చెరువులో గల ఖాళీ స్థలాన్ని భూ కబ్జా దారులు కబ్జా చేస్తున్నారని,ఎన్ని సార్లు అధికార్లకు వినతిపత్రాలు ఇచ్చిన,పత్రికలలో వచ్చిన సంబంధిత మండల అధికారులలో చలనం లేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఆరోపించాడు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అసలు కాటారం మండల కేంద్రంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని,భూ కబ్జాలకు కేంద్రంగా కాటారం మండల కేంద్రం కొన సాగుతుందని,ప్రభుత్వ భూములు,ఖాళీ స్థలాలు ఎక్కడున్నా భూ కబ్జా దారులు కాజేస్తున్నారని, సంబంధిత అధికారులు మాత్రం ఏమి తెలియ నట్లు,చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నాడు.గతంలో కూడా ఎన్నో ప్రభుత్వ భూములు పోయిన కూడా సెంటు భూమి కూడా రికవరీ చేయలేదని ఆరోపించాడు.ప్రస్తుతం కాటారం మండల కేంద్రంలోని ఊర చెరువులో గల సర్వే నెంబర్ 71 లో ఉన్న ఖాళీ స్థలం ఆక్రమణల కు గురవుతుందని,తక్షణమే అట్టి ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనం లోకి తీసుకుని,చుట్టూ కంచా వేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశాడు. లేని పక్షంలో డివైఎఫ్ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం జరుగుతుందని తెలియ జేశాడు.







## పేద ఎంబిబిఎస్ విద్యార్థికి రెండు లక్షల చెక్కు అందజేత

**కాటారం,జూలై 27 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రానికి చెందిన గంట జ్యోత్స్న కు ఎంబీబీఎస్ కోర్సు పూర్తయ్యే వరకు ఖర్చులు భరిస్తానని మాట ఇచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ తన మాట నిలబెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా ఏడాదికి ఖర్చు అయ్యే రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని జ్యోత్స్న కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ క్రమంలో ఆదివారం భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఇస్సిపేట గ్రామం లోనీ శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో గంట జ్యోత్స్న కు మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.మాట ఇచ్చి తన భవిష్యత్ కు బంగారు బాట వేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణి- రాకేష్,మండల అధ్యక్షులు జోడు.శ్రీనివాస్,రామిళ్ళ కిరణ్,గాలి సడువళి,కొండగోర్ల వెంకటస్వామి,జక్కు.శ్రావణ్, నరివేద్ది శ్రీనివాస్,వంగల రాజేంద్ర చారి,చీమల వంశీ,గుండ్లపల్లి అశోక్,ఉప్పు సంతోష్, శ్రీరాముల రజినీకాంత్,గాజుల విక్రమ్,ప్రమోద్,జాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తపాల్‌పూర్‌లో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం



**జన్నారం,నవభూమి:** మండలంలోని తపాలపూర్ గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెపటైటిస్ వ్యాధి పై కొల్లూరి కమలాకర్ హెల్త్ అసిస్టెంట్ అవగాహన కల్పించారు . హెపటైటిస్ వ్యాధి అపరిశుభ్రమైన ఆహారము, కలుషితమైన నీరు తీసుకోవడం, రక్త మార్పిడి అపరిశుభ్రత సిరంజీలు , పచ్చబొట్లు వల్ల ఒకరి నుండి ఒకరికి హెపటైటిస్ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉన్నదని హెపటైటిస్ రకాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,వ్యాధి నిరోధక టీకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మురళీధర్, ఉపాధ్యాయులు దుంపల తిరుపతి, తుంగూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద బాధితుని పరామర్శ




**కాటారం,జూలై 28 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన వీరగోని కిరణ్ గౌడ్ కొద్ది రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ సోమవారం రోజున కార్యకర్తలతో కలిసి హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి గాయాల తో చికిత్స పొందుతున్న కిరణ్ గౌడ్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని ధైర్యంగా ఉండాలని బరోసా కల్పించాడు. కుటుంబ సభ్యులతో మాట్లాడి నేనున్నా అని ధైర్యాన్ని ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో పుట్ట మదూకర్ తో పాటు జక్కు శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కవి, కళాకారుడు మాన్యపు భుజందేర్‌కు ఘనసన్మానం



**పాలకుర్తి నవభూమి జూలై 28** తెలుగు సారస్వత పరిషత్, తెలంగాణ పోలీస్ శాఖ,జ్యోతి జాతీయ దినపత్రికల ఆధ్వర్యంలో పోలీస్ అధికారుల మెస్ మాసబ్ ట్యాంక్ హైదరాబాదులో పోలీసులు సామాజిక బాధ్యత అనే అంశంతో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన సామాజిక కవి,కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజందేర్ పాల్గొని కవితా గానం చేయగా,ఎం రమేష్ రెడ్డి ఐ జి పి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, నాంపల్లి వెంకట సాయి సీఈవో జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక, కేశిరాజు రాంప్రసాద్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు సారస్వతా పరిషత్, ఎస్పీ కారం శంకర్, తదితర పెద్దల చేతుల మీదుగా మెమెంటో,సర్టిఫికెట్ తో మాన్యపు భుజందేర్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 మంది కవులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. జనగామ జిల్లాకు చెందిన కవులు కళాకారులు సాహితీవేత్తలు బమ్మెర గ్రామ ప్రజలు బుజే%శీ%దర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిఎం రేవంత్‌పై కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి నవభూమి జూలై 28** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిపై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసభ్య,అనుచిత వ్యాఖ్యలను టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ... ప్రజల రుచికి విరుద్ధంగా వ్యక్తిగత దూషణలతో రాజకీయాలను కలుషితం చేయడం ఎంతవరకు సమంజసమని,ప్రజల కోసం 24 గంటలూ పనిచేసే ముఖ్యమంత్రిపై ఈ విధమైన విమర్శలు పూర్తిగా అన్యాయమైనవని,అవివేకపూరితమైనవని, తన రాజకీయ హేతువుల కోసం అసభ్యంగా మాట్లాడే అలవాటు ఉన్న కొంతమంది వ్యక్తులు పార్టీ గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని కాపాడేందుకు ఇటువంటి వ్యాఖ్యలపై పార్టీ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ అనేది సిద్ధాంతాల పట్ల కట్టుబాటుతో కూడిన పార్టీ అని, రేవంత్ రెడ్డి పాలనాపరంగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల సంక్షేమం కోసమేనని, అటువంటి నాయకుడిపై వ్యక్తిగత దాడులు చేయడం తగదని ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు.

## జిల్లాలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ ఆకస్మిక విస్తృత తనిఖీలు

- ఓబుల్ కేశవపూర్లో పీహెచ్సి ఫర్టిలైజర్ షాప్ల పరిశీలన
- 24గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలి
- ఓపికి వచ్చే పెషేంట్లకి పరీక్షలు చేయండి










**జనగామ నవభూమి ప్రతినిధి జులై(28):** జిల్లాలోని పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మిక విస్తృత తనిఖీలు చేపట్టారు.సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని 24 గంటలు ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.సోమవారం జనగాం మండలంలోని ఓబుల్ కేశవపూర్ పీహెచ్సిని కలెక్టర్ సంధర్శించి ఏఎన్సి రిజిస్ట్రేషన్స్ , ఎన్సిడి పోర్టల్ అప్డేట్,చిన్న పిల్లల సీజనల్ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్స్ నిల్వలుపరిశీలించారు అనంతరం వైద్య అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ,నార్మల్ డెలివరీస్ని ప్రోత్సహించాలని,ఓపి సేవలు పెంచాలని,టీబీ ముక్త్ భారత్లో భాగంగా స్క్రీనింగ్,ఎక్స్ రే సేవలుఅందించాలన్నారు.ఈడిడి కేసులను ఫాలోప్ చేయాలని, ఫీవర్ క్యాంప్స్ పెంచాలని,డెంగ్యు కేసులు నివారించాలన్నారు. చిన్న పిల్లలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవ లన్నారు అనంతరం పీహెచ్సి ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం మన గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును సందర్శించి. ఇప్పటివరకు జరిగిన యూరియా అమ్మకాల రిజిస్టర్లను పరిశీలించి.అమ్మకాల వివరాలు సవివరంగాఉండాలనిఆదేశించారు. జిల్లాలో సరిపడా యూరియా నిల్వలున్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈకార్య క్రమంలో జిల్లా.వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కె.మల్లిఖార్జున రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అంబికా సోని, ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు

## టీబి రహిత జిల్లాకి కృషి చేయాలి

- న్యుట్రిషన్ కిట్. మంచి పోషకఆహారం
- క్షయ వ్యాధి గ్రస్థులకు ఉచిత న్యూట్రిషియాన్ కిట్ల పంపిణి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి జులై(28).**జనగామను టిబి రహిత జిల్లాగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.టీబి ముక్త్ భారత్ అభియాన్లోభాగంగా ఐఎంఎ సహకారంతో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ క్షయవ్యాధి రోగులకు సోమవారం ఉచిత న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేపట్టింది.ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరై 50 మంది క్షయవ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం ప్రకారం ప్రతి లక్షమంది జనాభాకి 204 మందికి క్షయ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని,మన జిల్లాలో క్రిందట సంవత్సరం1051 మందిని క్షయ వ్యాధిగ్రస్తులుగా నమోదు అయ్యారన్నారు.ఈ సంవత్సరం ఇప్పటివరకు 361 మందికి క్షయ వ్యాధిగ్రస్తులుగా గుర్తించారని 2025 సంవత్సరం నాటికి క్షయవ్యాధి రహిత భారత దేశాన్ని చేయుటకు లక్ష్యంలో భాగంగా టీబి ముక్త్ భారత్ అభియాన్ క్రింద టీబి సోకే అవకాశం ఉన్న 1,20,000 మందికి గాను 64,261 మందికి క్షయవ్యాధి పరీక్షలు,ఎక్స్ రే, నాట్ సై టిబి పరీక్షలు ద్వారా స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు అందులో 43మందిని టీబీ వ్యాధి గ్రస్తులుగా గుర్తించడం జరిగిందని ఆన్నారు.క్షయ వ్యాధి చికిత్సకు మంచి మందులతో పాటు మంచి పోషకాహారం కూడా అవసరమని అన్నారు, ఇట్టి న్యుట్రిషన్ కిట్ ద్వారా క్షయవ్యాధిగ్రస్తులకుమంచి పోషకాహారం లభించి చికిత్సకు ఎంతో సహకారిగా ఉంటుందని తెలిపారు.అలాగే క్షయవ్యాధి గ్రస్తులు ఆరునెలలు క్రమం తప్ప కుండా చికిత్స తీసుకున్నట్లయితే వ్యాధిని పూర్తిగా నయం చేయ వచ్చని తెలిపారు లేని ఎడల చికిత్సకి లొంగని వ్యాధిగా మారు తుందని అప్పుడు ఈ చికిత్స ఇంకా పని చేయక రోగి ప్రాణానికి ముప్పువాటిల్లుతుందనితెలిపారు.ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ మల్లిఖార్జునరావు, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజమౌళి,డాక్టర్ లవకుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగామ్ అధికారులు డాక్టర్ శ్యామ్,డాక్టర్ కమలహాసన్, డాక్టర్ అశోక్కుమార్, డాక్టర్ స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు

## 4 నెలలకిందనే నోటీసులు ఇచ్చారు

- మళ్ళీ నోటీసులంటూ చర్యలపై కాలయాపన
- బయటపడ్డ పంచాయతీ సిబ్బంది నకిలీ డ్రామాతో
- అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు






**చేవెళ్ల, జూలై 28, నవభూమి :** కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, చేవెళ్ల, షాబాద్ మండలాలో పెట్రేగి పోతున్న అక్రమ నిర్మాణాలతో అధికారుల నిస్సహాయత వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వం పై ప్రజలలో నమ్మకం సన్నగిల్లుతుందని ప్రజలు అంటున్నారు. అధికారులు ఉండి అధికారం ఉన్న చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహరిస్తున్న తీరు విమర్శల పాలవుతుంది. పేదవాడు చిన్న ఇంటి నిర్మాణం చేపడితేనే ఆగమేఘాల మీద దూకుడు ప్రదర్శించే పంచాయితీ మండల టౌన్ ప్లానింగ్ అధికారులు, నెలల తరబడి కళ్ళ ముందు భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే కళ్లకు గంతలు కట్టుకుని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డివిజన్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవటంలో చేతులు ఎత్తేశారు. పిర్యాదు చేసిన పట్టించుకోకపోవటం కాసులకు అలవాటు పడ్డారని విమర్శలకు తావిస్తుంది. మండల , డివిజన్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికార పార్టీకి చెందిన నేతలు కొందరు ప్రభుత్వం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో ఉన్నారనే ప్రచారం వినబడుతుంది. నిత్యం చేవెళ్ల మండల పంచాయతీ అధికారుల తీరు హాస్యస్పదమవుతుంది. గ్రామ పంచాయతీ పరిధిలో ఇటువంటి అనుమతులు లేకుండా నిర్మాణమవుతున్న అక్రమ నిర్మాణాల విషయంలో పంచాయతీ అధికారుల తీరు హాస్యస్పదమవుతుంది.బిల్డింగ్ నిర్మాణ దశలోనే నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణ లకు అడ్డుకట్ట వేయాల్సి ఉంటుంది. కాని కళ్ళ ముందు అక్రమ నిర్మాణాలు పూర్తిస్థాయిలో నిర్మితమవుతున్న చూసి చూడనట్టు వ్యవహరించి, నిర్మాణం పూర్తయిన తర్వాత నోటీసులు ఇవ్వటం ఏమిటని మండలంలోని భవన నిర్మాణదారులు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలపరిధిలోని ఆలూరు గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 156 లో అక్రమంగా నిర్మితమవుతున్న ఫామ్ హౌస్ కు గత నాలుగు నెలల క్రితమే నోటీసులు ఇచ్చారు. ఫామ్ హౌస్ నిర్మాణ దశలో చూసి చూడనట్టు వ్యవహరించిన ఆలూరు గ్రామపంచాయతీ అధికారులు ఫామ్ హౌస్ అనుమతులలో జరిగిన పంచాయతీ అక్రమాలు బయటపడటంతో ఇప్పుడు బిల్డింగ్ నిర్మాణం పూర్తయిన తరువాత మళ్లీ నోటీసులు ఇచ్చారు. మూడు విడతల నోటీసుల పేరుతో డివిజన్ స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారని విమర్శలు వినబడుతున్నాయి.

## ఆర్టీసీ అధిక ఛార్జీలపై డిపో మేనేజర్‌కు వినతిపత్రం

- బీజేపీ పార్టీ అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కుమార్



**భూపాలపల్లి,జూలై 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం నుండి భూపాలపల్లి వరకు ఆర్టీసీ అధిక ఛార్జీల వసూలు చేస్తుండడంతో సోమవారం రోజున బిజెపి అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కుమార్ ఆధ్వర్యంలో భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం బిజెపి జిల్లానాయకులు దొంగల రాజేందర్ మాట్లాడుతూ కాటారం నుండి భూపాలపల్లి వరకు ఒక్క ప్రయాణికునికి 70/- రూపాయల బస్ ఛార్జ్ తీసుకుంటున్నారని,కేవలం 23 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రయాణానికి 40/- రూపాయలు తీసుకోవాల్సి ఉండగా అదనంగా 30/- రూపాయలు ఎక్కువగా తీసు కుంటున్నారని అన్నారు.తక్షణమే కాటారం, భూపాలపల్లి గ్రామాల మధ్య ఆర్టీసీ రవాణా ఛార్జీలు తగ్గించి ప్రయాణికుల పై భారం పడకుండా చూడాలని కోరారు.లేకుంటే ఆర్టీసీ చార్జీలు తగ్గించే అంత వరకు దశల వారీగా పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గీస సంపత్ కుమార్, ఆజంనగర్ మాజీ సర్పంచ్ శ్యామ్,కోరే సుధాకర్, తోట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమడూర్ ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో పాల్గొన్న ఝాన్సిరెడ్డి

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి




**పాలకుర్తి నవభూమి జూలై 28:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని చిన్నమాడురు గ్రామంలో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా సోమవారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామస్థాయి సమస్యలపై చర్చించడంతో పాటు, రాబోయే ఎన్నికల వ్యూహంపై ఈ సమావేశంలో దృష్టి పెట్టారు.ఈ సందర్భంగా టీపీసీసీ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామస్తులు గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారు. చిన్నమాడురు, రంభోజిగూడెం గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ రెండు గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగరాలే.గతంలో మోసపోయిన ప్రజలు ఈసారి తెలివిగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే పేదల భద్రత, రైతులకు న్యాయం, యువతకు ఉపాధి వంటి అంశాలు సాధ్యమవుతాయి. స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాలు, యువత భాగస్వామ్యం, మహిళల అభివృద్ధిపై పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను ఉద్దేశించి పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**కాటారం,జూలై 28 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం రోజున మధ్యాహ్నం కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన పంతకాని తిరుమల సమ్మయ్య లు మాట్లాడుతూ.. మహేష్ గౌడ్ ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో,శుక సంతోషాలతో వర్ధిల్లాలని,మంత్రి శ్రీధర్ బాబు, శ్రీనుబాబు ల అండ దండలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.సోమవారం రోజున మహేష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్టింగ్ చేసి,స్వీట్లు పంపిణీ చేస్తూ,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి చీమల సందీప్, రాష్ట్ర నాయకులు విలాస్ రావు,డైరెక్టర్ శ్రీనివాస్, మండల మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచులు అంగజాల అశోక్,ఎంపీటీసీలు,మహిళలు, యూత్ నాయకులంతా టపాసులు పేల్చి గారెపల్లి చౌరస్తా లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మహేష్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయకుంటే సకల జనుల సమ్మె తప్పదు

### రైతు నేత- రాజేందర్ హపావత్

**జన్నారం, నవభూమి:-** కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో అటవీ శాఖ అధికారులు ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని రైతు నేత, సదర్ మాట్ కాలువ సాధన సమితి అధ్యక్షుడు రాజేందర్ హపావత్ అన్నారు.సోమవారం జన్నారం మండల కేంద్రంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షకు మద్దతు ప్రకటించారు. టైగర్ జోన్ సమస్య కదం, ఖానాపూర్, జన్నారం,పెంబి, ఉట్నూర్, దస్తురాబాద్ మండలాల ప్రజలకు కొరకరాని కొయ్యగా మారిందన్నారు.తక్షణమే టైగర్ జోన్ ఆంక్షలను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యమ కారులు భూమాచారి,బద్రినాయక్ తదితరులను అభినందించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొప్పుల లచ్చన్న, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.



# కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి వేధింపులతో ఉద్యోగి ఆత్మహత్య



**కేపీహెచ్‌బీకాలనీ-నవభూమి:** మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడైన కూన శ్రీనివాస్ గౌడ్ వేధింపులు తాళలేక ఆయన కంపెనీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న అంకెనపల్లి కుమార్ (28) ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కూకట్‌పల్లి వెంకటరావునగర్‌లో ఉండే కుమార్ ఎనిమిదేళ్లుగా బాచుపల్లిలోని శ్రీనివాస్ గౌడ్‌కు చెందిన సమ్మక్క-సారక్క క్రషర్ సంస్థలో పనిచేస్తున్నాడు. కుమార్ కారణంగా గత పది రోజుల్లో తనకు రూ.కోటి నష్టం వాటిల్లిందని, ఆ మొత్తం అతడే చెల్లించాలంటూ శ్రీనివాస్ గౌడ్, అక్కడి సిబ్బంది కలిసి కుమార్‌ను వేధిస్తున్నారు. ఇంటికొచ్చి తల్లిదండ్రులు, భార్యను తగులబెడతామని అతడిని హెచ్చరించారు. ఆదివారం కుమార్ కంపెనీకి వెళ్లగా.. అతడి ఫోన్, కారు, ఐడీ కార్డు ను లాక్కొని కొట్టారు. ఆ ఫోన్‌లో వ్యక్తిగత డేటా చూసి తీవ్రంగా అవమానించారు. అతడి బ్యాంక్ బ్యాలెన్స్ చెక్‌చేసి 'ఈ మొత్తం అంతా మాదే కదా'? అని ప్రశ్నించారు. అదేరోజు రాత్రి కుమార్ ఇంటికొచ్చాడు. జరిగిందంతా భార్యకు, ఫోన్ చేసి తన స్నేహితులకు చెప్పుకొని పడుకున్నాడు. సోమవారం ఉదయం ఇంట్లోవాళ్లు లేచి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. కుమార్ భార్య బావోజు మౌనిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కుమార్‌కు 27 రోజుల వయసున్న కూతురు ఉంది.

## కెజిబివిని తనిఖీ చేసిన డిఇఓ బిక్షపతి





**మిర్యాలగూడ నవభూమి, జూలై 28:-** మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి సోమవారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టులో మంచి ప్రావీణ్యం పొందేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలని తెలిపారు. కిచెన్ రూమ్ లోని ఆహార సామాగ్రిని పరిశీలించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా తాగునీటి, పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పార్వతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌కు వ్యాపారస్తుల సన్మానాలు





**కాటారం,జూలై 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా నూతనంగా నియామకం అయిన పంతం కాని తిరుమల సమ్మయ్య లను సోమవారం రోజున కాటారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసిషన్ సభ్యులు మరియు ధాన్యం, పత్తి కొనుగోలు వ్యాపారస్తులు వేరు వేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేస్తూ, వ్యాపారస్తుల సమస్యలను కొన్నింటిని చైర్ పర్సన్ దృష్టికి తీసుకువెళ్ళారు.ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్,గౌరవ అధ్యక్షుడు బొమ్మ సమ్మిరెడ్డి,ఉపాధ్యక్షుడు అల్లాడి చంద్రమౌళి, కొత్త రాజేందర్,ప్రచార కార్యదర్శి నిడిగొండ చెన్న కేశవ్,గట్టు రమేష్,సామ బాలచందర్,ధాన్యం,పత్తి వ్యాపారస్తులు అనంతుల శ్రీనివాస్,అల్లాడి ఓం ప్రకాష్,అనంతుల రాజ సమ్మయ్య,ఆయించ ప్రవీణ్,పల్లెపాటి ప్రకాష్,కటుకు శంకరయ్య,కీసర సుమన్,నహీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే, కాల్వల కోసం సేకరించిన భూములను రికార్డుల్లోంచి తొలగించాలి

### సబ్ కలెక్టర్ అమిత్‌కు వినతిపత్రం



**మిర్యాలగూడ నవభూమి, జూలై 28:-** మాడ్గులపల్లి మండలం గజాలపురం గ్రామ శివారులో లో రైల్వే, ఎస్ఎల్బిసి కాల్వ కింద సేకరించిన సర్వే నంబర్ 86, 98లలో ఉన్న భూములను రికార్డుల్లోంచి తొలగించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు సోమవారం సమర్పించిన వినతిపత్రంలో ఆలిండియా కిసాన్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య కోరారు. ఆ సర్వే నంబర్ లతో గందరగోళం సృష్టిస్తున్నారని వెంటనే రైల్వే కోసం, కాల్వ కోసం సేకరించిన భూములను రికార్డుల్లోంచి తొలగించాలని ఆయన కోరారు.

## కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాలుడు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూలై 28** కుక్కల దాడిలో రెండేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మండలంలోని వంకమామిడిలో సోమవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట పట్టణానికి చెందిన దాసరి శైలజ తన రెండేళ్ల కొడుకు చింటూ తో కలిసి తన అమ్మవారు ఇంటికి పంకమామిడి ఆదివారం బోనాల పండుగుందని వచ్చింది. ఈ నేపథ్యంలో సోమవారం ఇంటి ముంగట పిల్లలతో కలిసి ఆడుకుంటున్న చింటూనే వీధిలో ఉన్న రెండు కుక్కలు ఒక్కసారిగా చింటూ పై దాడికి దిగాయి. ఇంటి ముంగటే ఉన్న కొడుకు పై కుక్కలు దాడి చేస్తుంటే వెంటనే శైలజ కేకలు వేయడంతో పొరుగు వారు వచ్చి కుక్కలను బెదిరించుచున్నారు కాని కుక్కలు తిరిగి వారిపై దాడికి దిగడంతో రాళ్లతో కొట్టి తరమడంతో పారిపోయాయి కానీ అప్పటికే విచక్షణ రహితంగా చింటూ ముఖంపై దాడి చేయడంతో కనత భాగంలో తీవ్రంగా గాయపడ్డ చింటూని ఆరోగ్యప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కానీ గ్రామస్తులు కుక్కల బెడదలను తొలగించాలని అధికారులను వేడుకుంటున్నారు. తృటిలోని పెను ప్రమాదం తప్పిందని లేని పక్షంలో రెండేళ్ల బాలుడు అర్థాంతంగా కుక్కల బారినపడి చనిపోయేవాడని వారు అంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

◆ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులకు రాగినేని అభిలాషరావు





**చిన్నంబావి జూలై 28 నవభూమి :** చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించినటువంటి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో గోవిందు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నీటిముంపు బాధితుల విషయంలో గత 20 సంవత్సరాలు మీరే అధికారంలో ఉండి శ్రీశైలం నిర్వాసితులకు సంబంధించిన 98 జీవో 68 జీవోను ఎందుకు అమలు చేయలేదు మా మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ఆంధ్రాలో ఉన్నటువంటి శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన చరిత్ర హర్షవర్ధన్ రెడ్డి ది అదేవిధంగా 2500 మందికి సంబంధించిన జీవో కాపీలు కలెక్టర్లకు పంపించినప్పటికీ వాటిని అమలు చేయకుండా ఎందుకు నీరుగారుస్తున్నారు మీ ప్రభుత్వం వచ్చినాక మీకు చేతనైతే వాటిని అమలు చేసి నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వండి అంతేకానీ కల్లబొల్లి మాటలను నమ్మే పరిస్థితిలో శ్రీశైలం నిర్వాసితులు లేరు అని అన్నారు మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ మాట్లాడుతూ అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే ఊరుకునే స్థాయిలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లేరని తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు అధికారం ఉందని దౌర్జన్యాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు సమయమానంతో ఉన్నంతవరకే మీ ఆటలు సాగుతాయని మా ఓపిక నశిస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు అక్రమ కేసులు పెడుతూ మీరిచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతే పోలీసులను అడ్డుకాపెట్టుకొని అక్రమ కేసులతో ఎన్ని రోజులు వేధిస్తారు ఈ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు వాట్సాప్ లో ఎవరైనా పెడితే వారి మీద కూడా ఎస్ఐ అక్రమ కేసులు పెడుతున్నారు మీ అక్రమ కేసులను భయపడం గతంలో శ్రీధర్ రెడ్డిని పొట్టన పెట్టుకున్నట్టు మండలంలో హత్య రాజకీయాలను ప్రేరేపిస్తున్న మంత్రివర్యులు మీకు చేతనైతే మీ ప్రభుత్వంలో జరిగిన శ్రీధర్ రెడ్డి హత్యను చేదించండి అవాకులు చవాకులు మాట్లాడారు కదా శ్రీధర్ రెడ్డి హత్యలు ఇప్పటివరకు కూడా ఎందుకు నిరూపించలేకపోతున్నారు దోషులెవరో ఎందుకు తేల్చలేకపోతున్నారు అధికారం మీదే యంత్రాంగం అంతా ఉన్నప్పటికీ కూడా ఎందుకు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు అని ప్రశ్నించారు మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఈదన్న యాదవ్ మాట్లాడుతూ మీరు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కెసిఆర్ జపం చేసిన రేవంత్ రెడ్డి గతవారం కొల్లాపూర్ తాలూకా జటప్రోల్ గ్రామంలో సభ నిర్వహించినప్పుడు 45 నిమిషాల తన ప్రసంగంలో 36 సార్లు కేసీఆర్ జపం చేయడానికి సరిపోయింది అయ్యా రేవంత్ రెడ్డి మీరు కొల్లాపూర్ తాలూకాకు ఏమి చేస్తారో అది చెప్పకుండా కెసిఆర్ ను తిట్టడమే పని పెట్టుకున్నారు తప్ప ప్రజలకు ఏం చేస్తారు అది చెప్పండి ముందు మీరిచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేయలేక కెసిఆర్ ను నిందించడం ఎందుకు అని అన్నారు రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు మాట్లాడుతూ 9 సంవత్సరాలు మీరు బిఆర్ఎస్ పార్టీలో ఉండి బిఆర్ఎస్ పార్టీని తిట్టడం ఎంతవరకు సమంజసం కెసిఆర్ వెంబడి ఉన్నప్పుడు కాంగ్రెస్ ను తిట్టడం కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కెసిఆర్ ను తిట్టడం మీరు పార్టీ మారుతే వాళ్ల దోషాలు అవుతారు మీరు ఆ పార్టీలో ఉంటే ఆ పార్టీ నీతివంతమైన పార్టీ ఎలాంటి తప్పులు చేయని పార్టీ గా మీ అభిప్రాయంగా తెలుస్తుంది మీరు ఆ పార్టీలో ఉన్నప్పుడు తప్పు అనిపించనిది ఇప్పుడు ఎలా తప్పు అనిపిస్తుంది ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు గురించి మాట్లాడటం జరిగింది మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతు మీకు కొల్లాపూర్ ప్రజల మీద ప్రేమ ఉంటే దేవరకొండ లింగాల కొల్లాపూర్ చిన్నంబావి అల్లంపూర్ మీదుగా హైవే ప్రపోజల్ కు పంపించాము అప్పుడు మేము దాన్ని అమలు చేసి హైవేను తీసుకురండి అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన యాదవ బిడ్డలు ఇల్లు కట్టుకుంటే అది అక్రమము అని కూల్చిన మీకు ఇదే నడి చౌరస్తాలో ఉన్నటువంటి దేవాదాయ భూముల్లో నిర్మించిన కట్టడాలు అక్రమ నిర్మాణాలు కావా అవి మీ కండ్లకు కనిపించడం లేదా వారు నీ అనుచరులని వెనకేసుకొస్తున్నారా వాటికి కూడా పర్మిషన్లు లేవనే విషయం మీరు మార్చినట్టు ఉన్నారు శ్రీధర్ రెడ్డి హత్య వెనక ఎవరి హస్తం ఉంది రాష్ట్ర ముఖ్యమంత్రి విచారణ చేయమని ఆదేశించి లక్ష్మిపల్లికి నాలుగు కిలోమీటర్ల దూరం వచ్చినప్పుడు ఆ విషయం ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించడం జరిగింది దోషులు మీ అనుచరులు ఉన్నారని నాంచుతున్నారా మీకు గాని మీ అనుచరులకు గాని సంబంధం లేకుంటే 14 నెలలైనా ఎందుకు దోషులను పట్టుకోవడం లేదు శిక్షించడం లేదు చిన్న మారు గ్రామంలో చిన్న పంచాయతీకి తలలు పగిలే విధంగా కొడితే కూడా పిట్టింగ్ కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్న వ్యవహారం ఎస్పీ దగ్గరికి తీసుకెళ్తే అప్పుడు కేసు ఫైల్ చేస్తారు ఇదెక్కడి న్యాయం పోలీసు వ్యవస్థ ఎటు పోతుంది తలలు పగిలే విధంగా కొడుతుంటే లైవ్ లో వీడియోలు చూస్తూ ఆనందించడం ఇదెక్కడి సంస్కారము అర్థం కావడం లేదు కాలం ఎప్పుడూ ఒకే విధంగా ఉండదు మా సహనాన్ని పరీక్షించవద్దు ఎక్కడ కార్యకర్తలకు అన్యాయం జరిగిన అక్కడ ముందుంటానని అన్నారు ఈ ప్రాంతాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారు 25 సంవత్సరాలలో 20 సంవత్సరాలు మీరే ఎలారు కదా కొల్లాపూర్ ను ఎందుకు అభివృద్ధి చేయలేదు మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు స్థానిక నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ఉండి ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు 420 హామీలకు సంబంధించి ప్రజల్లో చర్చించి ప్రజల్లోపలికి తీసుకెళ్లాలని ఆర్టీసీ బస్సు తప్ప వాళ్లు ఇచ్చిన ఏ హామీను కూడా ఈప్పటి వరకు సంపూర్ణంగా అమలు చేయలేదని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీగా ఫోరం మాజీ అధ్యక్షురాలు తగరం లక్ష్మీ కుర్మయ్య, మాజీ మండల ప్రెసిడెంట్ రామన్ గౌడ్, మాజీ సర్పంచులు, చక్రదర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మాజీ ఉపసర్పంచులు ఆనంద్ యాదవ్ , మధుసూదన్ రెడ్డి, చిన్న కొండయ్య , వెంకట్ స్వామి, ఈశ్వరయ్య, తిరుపాలు, శివ, చిన్న గట్టన్న, రాజారెడ్డి, మద్దిలేటి, చిన్నారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కాజా పాషా, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◆ జూబ్లక్పల్లిలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూలై 28:** పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని అంతమ్మ గూడెం, దోతిగూడెం, జూబ్లపల్లి, కనుముక్కల, దంతూరు, వంక మామిడి, ధర్మారెడ్డి పల్లి గ్రామాలలో రెండు కోట్ల ఇరవై ఒక్క లక్ష రూపాయలు హెచ్ఎం నినుతులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కట్టుకుంటున్న ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో పని పురోగతికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి అన్ని గ్రామాలలో ఘనంగా మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టకుండా ప్రజలను మభ్యపెట్టిందని ఆయన అన్నారు. కానీఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అన్ని హామీలు సంక్షేమ పథకాలను అందిస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్ అని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు తోపాటు అర్హుల ఆయన అందరికీ రేషన్ కార్డులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసా అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దేనిని ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇప్పటికే 58 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు శంకుస్థాపనలు కాకుండా పనులు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు.ప్రతి గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి పరచడంతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి అన్ని పథకాలు అందిస్తూ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల తడక వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి,కిసాన్సల్ అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి,పిఏసిఎస్ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మండల నాయకులు అంబరీష్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, మన్నెం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అని రెడ్డి జగన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లు తోట శ్రీనివాస్, బోదాసు చిన్న ఈదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణిగుంట్ల ఆలయ మధ్య రెడ్డి సర్వే వెంకటేష్ గౌడ్ మర్రి రాజిరెడ్డి , మాజీ సర్పంచ్లు బాల మల్లేష్ యాదవ్, చిన లచ్చి లింగస్వామి, దోటి కుమార్ యాదవ్, బుడిగ శంకరయ్య,నాయకులు గోరుగంటి రవీందర్, జింక జంగయ్య, మాకోలు శ్రీనివాస్, కూసుకుంట్ల మహిపాల్ రెడ్డి, చుక్క వెంకటేష్, సతీష్, చుక్క రవి నాయకులుపగడాల నరసింహ,బాలరాజు, అవనిగంటి శివశంకర్, రావుల లింగస్వామి, కుమార్, శేఖర్, కృష్ణ, శివ .









### కవ్వాల్ టైగర్ జోన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న


# సమస్యలను పరిష్కరించాలి

◆ లేదంటే ప్రజాస్వామిక బద్ధంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం ◆ మండల అభివృద్ధి కమిటీ నాయకుల హెచ్చరిక

**జన్నారం, నవభూమి:-** గత 12 రోజులు గా కొనసాగుతున్న టైగర్ జోన్ లోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష పట్ల అధికారులు స్పందించకపోవడం సరైనది కాదు అని జన్నారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య ,కోకన్వీనర్ శ్రీ కోడూరు చంద్రయ్య,ఆడెపు లక్ష్మీనారాయణ,గూడ అశోక్, కోడి జుట్టు రాజన్న, ఆంధ్ర పురుషోత్తం,గుడ్ల రాజన్న సోమవారం పేర్కొన్నారు, ఈ విషయమై త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ ని కలసి చర్చించబోతున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే ఈ విషయమై చొరవ తీసుకొని వెంటనే రాష్ట్రస్థాయిలో అటవీ శాఖ మంత్రి తో పాటు రాష్ట్రస్థాయి అటవీ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారం అయ్యేటట్లు కృషి చేయాలని కోరారు. అవసరమనుకుంటే మండల అభివృద్ధి కమిటీ తరఫున పెద్ద మొత్తంలో ప్రజలని హైదరాబాద్కు తరలిం చి ధర్నా చేపట్ట గలమని తెలియజేశారు. పులుల సంరక్షణ విషయమై మాకు ఎలాంటి వ్యతిరేకతలేదని ఆ ప్రాజెక్టు పేరుతో ఇక్కడి ప్రజలని ఇబ్బందులకు గురి చేయడం సరి అయింది కాదని తెలిపారు. ఈ విషయమై ఇటీవలనే స్థానిక ఎఫ్ డి పి టి శ్రీ శాంతారామ్ ని కలిసి వినతి పత్రం కూడా అందజేయడం జరిగిందని ఇక్కడి ప్రజల ఆందోళన విషయమై రాష్ట్ర వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలూ సింగ్ కి మా వినతి పత్రాన్ని పంపించి ఇక్కడి వాస్తవ పరిస్థితుల తీవ్రతని ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేటట్లు తమ వంతు సహకారాన్ని అందించాలని వినతి పత్రం ద్వారా కోరినామన్నారు త్వరతగతిన ఈ సమస్య పరిష్కరించేందుకు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా సమస్య పరిష్కారానికి చట్టబద్ధంగానే ప్రజాస్వామ్యక పద్ధతులతో ఉద్యమాన్ని కొనసాగించగలమని తెలిపారు.



## రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి రఘునాధరావు



**జన్నారం, నవభూమి:-** టైగర్ జోన్ లో ఆంక్షలు తొలగించాలని 13వ రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి రఘునాధరావు సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టైగర్ జోన్ పేరిట ఆంక్షలు పెట్టడం ఈ ప్రాంత ప్రజల ఆర్థిక పరిమాణాలను దెబ్బతీయడమే వెంటనే భారీ రవాణా రాకపోకల ఆంక్షలు ఎత్తివేసి రిలే నిరాహార దీక్ష చేస్తున్న శ్రీరాముల భూమాచారి, అజ్మీర బద్రీ నాయక్ దీక్ష విరమింప చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు,గోలిచందు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన గ్రీన్ వుడ్ పాఠశాల యాజమాన్యం

**మహదేవపూర్, జులై 28, నవభూమి:** ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన కోట రాజబాబుని మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం, విద్య, సంస్కృతిక అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ ప్రజలకు అందరికీ జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా ఉపయోగపడతాయని, చిన్నతనం నుంచే పుస్తక పఠనంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అత్యుత్తమ లక్షణాలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కోట రాజబాబు గతంలో రెండు పర్యాయాలు మహదేవపూర్ గ్రామ సర్పంచ్ గా, ఒకసారి కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ గా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పలు పదవులు కొనసాగించడంతోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నిక కావడం హర్షనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి



**వీపనగండ్లజులై 29 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి ,డాక్టర్ రాజశేఖర్ మెడికల్ అధికారుల సమక్షంలో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, ప్రతి నెల నెలవారీ సమీక్షష సమావేశంలో చర్చించి టార్గెట్ చేయని వారికి తగిన సూచనలు ఇచ్చారు. అలాగే సీజనల్ వ్యాధుల పై అవగాహన కలిపిస్తూ డ్రైడే కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం పకడ్బందీగా నిర్వహించాలని దీని ద్వారా డెంగ్యూ, మలేరియా,చికుంగుణ్య,మెదడువాపు నివారించవచ్చని సూచించారు, అలాగే త్రాగే నీరు కలుషితం కాకుండా నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని ప్రజలకు వివరించాలని సిబ్బందికి ఆదేశించారు. అత్యంత ప్రమాదం సమయంలో గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు విధుల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. మాత,శిశు సంరక్షణ గురించి చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, గవర్నమెంటు ఆసుపత్రి ప్రసవాల విషయంలో వారివెంటే ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని, గర్భవతుల నమోదు మొదటి దశలోనె గుర్తించాలని,తగిన పరీక్షలు,జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ హేమవర్ధన్,శ్వేత,కరుణశ్రీ, కవిత,కేశవులు హెచ్ ఈ,కలమ్మా ఎస్ హెచ్, రాఘవేందర్ డి ఈ ఓ, జహంగీర్, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు ఘనసన్మానం



**పెన్‌పహాడ్ ప్రతినిధి జూలై 28(నవభూమి):** పెన్పహాడ్ మండల ఏపీఎం గా ఎనిమిదిన్నర సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై గరిడేపల్లికి వెళుతున్న ఏపిఎం అజయ్ నాయక్ ను మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీఎం ను పూల మాలలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సమాఖ్య సిబ్బంది, సంఘ బంధాల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమ అభివృద్ధికి ఏపీఎం ఎంతో కృషి చేశారని, ఆయన బదిలీపై వెళ్లడం చాలా బాధగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, మండల సమాఖ్య అధ్యక్షులు ఊట్కూరి మంజుల, కార్యదర్శి నాగమణి, సీసీలు పద్మావతి, శైలజ, ఆశ, స్త్రీ నిధి మేనేజర్ జ్యోతి, వివో ఏలు శ్రీనివాస్, జయమ్మ, ధనలక్ష్మి, పద్మ, జానయ్య, విజయ, సంఘ బంధం అధ్యక్షులు శాంతకుమారి, అన్న మేరీ, బేగం, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, అన్ని గ్రామాల సంఘం బంధాల అధ్యక్ష కార్యదర్శులు, మండల మాక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ ఆవరణలోని ఆర్టీసీ బస్సులు నిలపాలి: ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్



**వీపనగండ్ల, జులై 29 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బస్సులు ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ వనపర్తి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,, గత 40 సంవత్సరాల నుండి పాత బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీలు బస్సులు నిలిపే విధంగా చూడాలని అన్నారు. గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా వాటర్ ట్యాంక్ ను తొలగించి కొంత భాగంలో కొత్తగా బస్టాండ్ ప్రాంగణాన్ని నిర్మించి బస్సులు ఆపడం సబబు కాదని అన్నారు. రైతు కమిటీ సంఘం,గ్రామస్తులు బస్టాండ్ నిర్మించడానికి తీర్మానం చేయలేదని అన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ చొరవ తీసుకొని పాత బస్టాండ్ ఆవరణలో బస్సులు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందు, ఎత్తం విష్ణు, పల్లవి, రాజేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి** తాండూర్ మండలం లోని బలాన్ పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కు సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ వినతిపత్రం అందజేశారు. అనంతరం బానేష్ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 150 మంది జనాభా కలిగిన గిరిజన ఆదివాసులు నివాసం ఉంటున్నారని, గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేకపోవడంతో 20 మంది పిల్లలు చదువుకో కొరకు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచీని గ్రామానికి కాలినడకన వెళ్లి చదువుకోగా,మరికొందరు బంధువుల ఇండ్లలో ఉంటూ చదుకొనే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కొంతమంది విద్యార్థులు గత్యంతరం లేక వివిధ గురుకుల పాఠశాలలో చేరి చదువుకుంటున్నారని,మరికొంతమంది చేసేది ఏమీ లేక ఇంటి వద్దనే ఉంటున్నారని అన్నారు. నల్గొండ జిల్లాలో ఒక గ్రామంలో ఒక్కరికే పాఠశాల ను నిర్వహిస్తున్నారు. బలాన్ పూర్ లో అంతమంది విద్యార్థులు ఉన్నప్పటికీ పాఠశాల లేకపోవడం చాలా బాధాకరమని విచారవ్యక్తం చేశారు. పిల్లల కష్టాలు చూసి ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ప్రాథమిక పాఠశాల తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.

## మట్టి శివలింగంకు రుద్రాభిషేకం

**నేరేడుచర్ల జులై 28 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం శ్రావణ మాసం సందర్భంగా మట్టి శివలింగంకు రుద్రాభిషేకం నేరేడుచర్ల మండలకేంద్రం లోని శ్రీ ధర్మ శాస్త్రా అయ్యప్ప స్వామి దేవాలయం లో శ్రావణ సోమవారం రోజు మట్టి శివ లింగం కు రుద్రాభిషేకం సహస్ర నామర్చన బిల్వ పత్ర పూజ కార్యక్రమం ఆలయ పూజారి ఆశీస్ వేద మంత్రోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు శ్రావణ మాసంలో నిత్యం శివ పూజ చేయడం వలన విశేష ఫలితం భక్తులకు లభిస్తుంది శివుడికి అభిషేకం ప్రీతి పాత్రమైనది అమ్మవారికి కుంకుమ పూజ ఈ పవిత్ర శ్రావణ మాసంలో నిర్వహించడం వలన భక్తులకు శుభం చేకూరుతుంది అని పూజారి తెలియజేసారు ఈ పూజ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి దంపతులు చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి దంపతులు పులిజాల వెంకటరమణ వీరబోయిన వీరయ్య మన్నెం దుర్గరావు చిన్నపల్లి శ్రీను ఉప్పల లక్ష్మారెడ్డి శావయ్య తదితర భక్తులు పాల్గొన్నారు



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# వేగవంతం చేయాలి

- లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకూడదు
- పేదలైన లబ్ధిదారులకు అధికారులు సహకరించాలి
- నిజమైన అర్హులైన పేదలకు మాత్రమే ఇల్లు కేటాయించాలి



**జనగామ నవభూమి ప్రతినిధిజులై(28)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలని మాజీ ఉప ముఖ్య మంత్రి,స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంరాష్ట్రంలోనేప్రథమ స్థానంలో నిలవాలని,అదేవిధంగా అధికారులు మరింత కృషి చేయాలనీ అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో సోమవారం సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వ హించారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలకు గాను 3500ఇండ్లు కేటాయించగా,జనగామజిల్లాలోని 5మండలాలలో2486, హన్మకొండ జిల్లాలోని 2మండలాలలో 1014 ఇండ్లు చేపట్టడం జరిగిందన్నారు. స్టేషన్ఘనపూర్ నియోజకవర్గంలోని 7మండలాలలోని ఇందిరమ్మఇల్లు ఫేజ్-1,2లలో చేపట్టిన నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్ధిదారులకు నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగాచేపట్టినఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఇప్పటి వరకు మంజూరైన ఇళ్లన్ని వంద శాతం పనులుప్రారంభం కావాలని తెలిపారు. ఇళ్లనిర్మాణం చేసుకోవ డానికి సిద్ధంగా లేనివారికీ నోటీసులు ఇవ్వాలని, ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యంజరగకూడదనిసూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే లబ్ధిదారులకు వివరించాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవలని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికీ డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. చాలా మంది లబ్ధి దారులు ఇళ్ల నిర్మాణం చేసుకోవ డానికి ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు పునాదిలో మట్టిని నింపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్థానికంగా ఇసుక,మట్టి తరలించు కోవడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు అనుమతి ఇవ్వాలని అలాగే అక్రమంగా తరలింపుకు పాల్పడితే ఉపేక్షించవద్దన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నియోజకవర్గంలోఈనెల31వరకు 90శాతనికి పైగా గ్రౌండింగ్ కావాలని అన్నారు. కొంత మంది సాంక్షన్ ప్రొసీడింగ్ రాకముందే పునాది నిర్మాణం చేసుకున్నారని, వారికి సైతం బిల్లులువచ్చేవిధంగా అధికారులుచర్యలుతీసుకోవాలని సూచించారు. ఆగస్టు 3వ తేదీ వరకు మండలాలు, గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి లబ్ధిదారుడు ఇంటిని నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, అదే విధంగా ఇతరత్రా సమస్యలు రాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఈసమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్, ఆర్డీఓ వెంకన్న, హౌసింగ్ పిడిలు, జనగామ మాత్రునాయక్, హన్మకొండ సిద్దార్థ, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ,ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీరింగ్అధికారులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ మున్సిపాలిటీలో పేరుకుపోయిన పెండింగ్ పనులు

# పూర్తి చేసేందుకు చర్యలు




**మిర్యాలగూడ నవభూమి, జూలై 28:-** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో చాల రోజుల నుండి పేరుకుపోయిన పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేస్తున్నానని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక మునిసిపల్ కార్యాలయ ఆయన ఛాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ఏం చేశారో గాని అన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలో ఇప్పటివరకు 11 కోట్ల రూపాయలు నీటిపన్ను బకాయిలు ఉన్నాయని తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు నెల రోజులలో రోజు 70,000 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నామని, ఇప్పటివరకు 7లక్షల రూపాయలు వసూలు చేశామని ఆయన తెలిపారు. ఆస్తిపన్ను వసూలుకు బృందాలు ఏర్పాటు చేసి వసూలు ముమ్మరం చేశానని, రూ5లక్షలు వసూలు చేశామని తెలిపారు. ఆస్తి పన్ను సంవత్సరానికి 9 కోట్ల రూపాయలు ఉండగా పన్ను సవరణ చేపట్టామని, నూతన భవనాలకు అంచనా పన్ను విధిస్తున్నామని దీంతో ఆస్తి పన్ను ద్వారా 16 కోట్ల రూపాయలు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో 48 చోట్ల చేసిన లే అవుట్ల ద్వారా మున్సిపాలిటీకి వచ్చిన 10 శాతం భూమి అక్రమణకు గురికాకుండా భూమి చుట్టూ ఫెన్సింగ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. రక్షిత మంచి నీటి సరఫరా పారిశుధ్యం మెరుగు పరచే చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టిపిఎస్ అంజయ్య ఉన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఎదగాలి

### లిటిల్ ఛాంపియన్స్ 7క్రికెట్ టోర్నీ

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి






**మిర్యాలగూడ నవభూమి జూలై 28:-** గ్రామీణ క్రికెట్ క్రీడాకారులు ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లిటిల్ పాఠశాల స్థాయి ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో సత్తా చాటాలన్నారు. టోర్నమెంట్ ఎస్పిఆర్ స్కూల్, కాకతీయ స్కూల్స్ మధ్య తొలి మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో యంగ్ క్రికెటర్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎస్పి శ్రీనివాస్, ఆడవత్ అశోక్, జిమ్ రవి, అతీఫ్ నిర్వాహకులు మోయిద్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో క్రికెట్ పోటీలలో మ్యాచ్ లను ఆడి ప్రతిభను కనబరచాలన్నారు.

## ఫర్టిలైజర్ షాప్స్ లను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

### డాకేశ్వర్ గౌడ్,, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి



**వీపనగండ్లజులై 29 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను తనిఖీలు చేసిన అగ్రికల్చర్, రెవెన్యూ, పోలీస్, అధికారులు అలాగే యూరియా సరఫరా కోసం పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు ఇందులో భాగంగా అగ్రికల్చర్ , రెవెన్యూ ఆఫీసర్ పోలీస్ అధికారులతో కలిసి మండలంలోని ఫర్టిలైజర్ షాప్స్ లను తనిఖీ చేసి యూరియా నిల్వ రికార్డులను పరిశీలించారు. యూరియా కి సంబంధించిన బోర్డులను షాప్ ముందర భాగంలో అతికించమని అన్నారు. డీలర్లకు రైతులకు కొనుగోలు చేసిన ఫర్టిలైజర్ బిల్లులను కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులకు కూడా బిల్లులు తీసుకునే బాధ్యత మీ కూడా ఉందని అన్నారు. యూరియా కొరత మండల కేంద్రంలో యూరియా కొరత సంబంధించి ఏమీ లేదు అని రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం ఏం లేదు అని వ్యవసాయ పర్యవేక్షణ అధికారులు చెప్పారు.

## పాలకీడు మండలంలో దొంగతనం



**పాలకవీడు జులై 28 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం కల్మెట్ తండా గ్రామ నివాసి అయిన బాణావత్ వెంకటి తండ్రి రాంచంద్, వయస్సు: 50 సం!!, వృత్తి: వ్యవసాయం ఉదయం 10 గంటల సమయము లో బార్య భర్తలు పొలం వద్దకు వెళ్ళి మధ్యాహ్నం 2-30 గంటలకు ఇంటికి వచ్చినాడు. ఈ మద్య సమయము లో గుర్తు తెలియని వ్యక్తులు బాణావత్ వెంకటి ఇంటికి వేసిన తాళం ను పగలగొట్టి ఇంట్లోకి వెళ్ళి బీరువా తాళం చెవి తో బీరువా లను తెరిచి అందులో గల అందాజ 6 తులాల బరువు గల బంగారు వస్తువులు మరియు రూ!! 90,000/- లు దొంగిలించుకు పోయినారు. బాణావత్ వెంకటి ఇచ్చిన ధరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. %ా× శీట ౯ాశీశ్రీఅషెవ ౹ఖుశ్రీఖుఝుజవవంబ.

## బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి జులై 28:** జనగాం జిల్లా కొడకండ్ల మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రామోజీ అధ్యక్షతన,కొడకండ్ల మండల ఇంచార్జి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో,మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ 01 ,ఎంపీటీసీ 02 క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ...రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందన్నారు..కేసిఆర్ దూరదృష్టితో రైతులు సుభిక్షంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు. పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి. నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండలం ఇంచార్జి బబ్బూరి. శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో..కొడకండ్ల మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులతో మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్, సోషల్ మీడియా నాయకుల సమావేశం ఏర్పాటు చేసి అందరూ కలసి పని చేయాలని యువతకు మాజీ మంత్రి దయన్న దిశా నిర్దేశం చేశారు.

## వైశ్య రాజకీయ రణభేరి సభను జయప్రదం చేయండి



**నేరేడుచర్ల జులై 28 నవభూమిప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల /పాలకీడు... మండలం. వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం ఆగస్టు 3 నా హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లొ నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభలో అత్యధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు కోరారు,సోమవారం సాయంత్రం నేరేడుచర్ల లో రణభేరి సభ విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం పాలకీడు, నేరేడుచర్ల మండలాల ఆర్యవైశ్య సంఘంలా సమాయత్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేమెంతో మాకంత ఇవ్వాలని డిమాండ్ రణభేరి సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని వారికి కోసం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తోడ్పాటు అందిస్తుందని అన్నారు, రణభేరి సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న, ఫౌండర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గరిణె శ్రీధర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఓరుగంటి పురుషోత్తం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు రాచకొండ శ్రీనివాసరావు, కంది బండ శ్రీనివాసరావు,తడకమల్ల నరసింహస్వామి, భువనగిరి అంజయ్య, గుండా బిక్షపతి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కొత్త లక్ష్మణ్, పాల్వాయి కృష్ణమూర్తి, గుండా సత్యనారాయణ, ఊటుకూరి నటరాజ్, జూలూరు అశోక్, గెల్లి లక్ష్మీనరసింహారావు, గజ్జల కోటేశ్వరరావు, మోశెట్టి మోహన్, రాచకొండ అంజయ్య, పాల్వాయి గోపాలకృష్ణ, పోతుగంటి సత్యనారాయణ, తాళ్లూరు శీను, గరిణె సతీష్, గజవెల్లి వెంకటేశ్వర్లు, గజవెల్లి నరసింహారావు, గరిణె వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాస్, మాశెట్టి లక్ష్మయ్య, దామర సత్యనారాయణ, మునుగోటి సతీష్, యాద ఎల్లయ్య, గెల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం

**నేరేడుచర్ల జులై 28 ప్రతినిధి:**కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 57వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 28.07.2025 సోమవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డులోని వెంకట్రామ థియేటర్ ఏరియా యందు తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డేగా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయుటకు లకు గ్రూపులు ఏర్పాటు చేయుటకు లు సర్వే నిర్వహించటం జరిగినది. 12వ వార్డులోని వెంకట్రామ దియేటర్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 5వ వార్డు మరియు 14వ వార్డు నందు మొక్కలు నాటడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా లు, ప్రజా ప్రతినిధులు, సభ్యులు, మరియు ప్రజలు హాజరయ్యారు.



